# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 24-06-2025 పేజీలు : 10


వరంగల్, జూన్ 23 : రైతు భరోసా పథకం ద్వారా వానాకాలం సాగు కోసం పెట్టుబడి సాయాన్ని అందించే ప్రక్రియ చివరి దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న 45 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షిస్తారు. ముఖ్యమంత్రితో రైతులు మాట్లాడతారు. ఇందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రులు కూడా ఈ ముఖాముఖి రైతు సదస్సులో పాల్గొననున్నారు. కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు మండలస్థాయి అధికారులను నోడల్ అధికారిగా నియమించారు. ఆయా రైతు వేదికల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడంతోపాటు ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చూసేందుకు బాధ్యతలు అప్పగించారు. కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ఇప్పటికే రైతు వేదికల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తమ శాఖ సిబ్బంది ద్వారా రైతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూస్తున్నారు.

# 'రైతు భరోసా' సక్సెస్




- నేడు రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి - రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం - జిల్లాకు రూ. 211.9 కోట్ల కేటాయింపు - ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ. 201.83 కోట్ల జమ




## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

7 లో..



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సిపిఐ నిరసన

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత

-సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన ప్రజలు

-సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీసులు..!

మిగతా 6లో...

# అభయ మిత్రపై విద్యార్థులకు అవగాహన






**వెంకటాపురం,జూన్ 23 (ప్రజాజ్యోతి) :** ప్రజల భద్రత,భరోసా కొరకు ములుగు జిల్లా ఎస్పీ ప్రారంభించిన అభయ మిత్ర కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ వెంకటాపురం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిరుతపల్లి ఆశ్రమ బాలికల హై స్కూల్ లో అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్పి ఆశ్రమ గర్ల్స్ హైస్కూల్,జెడ్పి. హెచ్.ఎస్ హై స్కూల్ పిల్లలతో మాట్లాడుతూ...డ్రగ్స్ ని తరిమికొడదాం-యువతను కాపాడుకుందాం అనే మోటివ్ గురించి అవగాహన కల్పిస్తూ తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ విడుదల చేసిన మూడు వీడియోలను విద్యార్థిని,విద్యార్థులకు ప్రొజెక్టర్ సహాయంతో చూపించి డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో భాగంగా ఏఎస్పి విద్యార్థుల భవిష్యత్తు గురించి మార్గాన్ని నిర్దేశిస్తూ,పిల్లల వయస్సు నుండి యుక్త వయస్సు వచ్చేవరకు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు.ఆ పరిణామ క్రమంలో ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా,ముఖ్యంగా ప్రస్తుతం మహమ్మారిల ప్రవహిస్తున్న డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేసుకోరాదని,వాటికి అలవాటు పడినట్లయితే అవి జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తాయని,ఆర్థికంగా,మానసికంగా,ఆరోగ్యపరంగా నష్టపోతారని తెలియజేయడం జరిగింది.ప్రతి ఒక్కరు డ్రగ్స్ ని అరికట్టే దిశగా బాధ్యతాయుతంగా ఉండాలని నిర్దేశించారు.నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేస్తూ పిల్లలకు తమ తల్లిదండ్రుల పట్ల గౌరవంగా నడుచుకోవాలని,అదేవిధంగా సమాజంలో చెడు వ్యసనాలకు బానిసనే యువతను మార్చే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు.పోక్సో చట్టం గురించి కూడా విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించినారు.తెలిసి తెలియని వయసులో చేసే తప్పుల వలన నిండు జీవితాన్ని నాశనం చేసుకోరాదని చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది.స్కూల్ యాజమాన్యంతో మాట్లాడుతూ..పిల్లల పట్ల వారి ప్రవర్తన పట్ల నిత్యం అబ్జర్వేషన్ ఉంచాలని,వారిని సన్మార్గంలో ముందుకు నడిపించాలని చెడు వ్యసనాలకు లోనవ్వకుండా బంగారు భవిష్యత్తులో వారు సాధించాల్సిన వాటి గురించి నిత్యం గుర్తు చేస్తూ ముందుకు నడిపించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ బండారి కుమార్,ఎస్.ఐ కె.తిరుపతిరావు,శిక్షణ ఎస్.ఐ జి.తిరుపతి,వెంకటాపురం పోలీస్ సిబ్బంది,మండల ఎంఏఓ జి.వి.విసత్యనారాయణ,ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ వై.బాబురావు,తదితర టీచర్స్ పాల్గొనడం జరిగింది.అనంతరం ఇంటర్నేషనల్ డ్రగ్స్ వీక్ లో భాగంగా చిరుతపల్లి ఆశ్రమ పాఠశాల ఆవరణలో 60 మొక్కలు నాటడం జరిగింది.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను అందించండి

**- మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీకి మెమోరాండం అందించిన బిఆర్ఎస్ నాయకులు**



**వెంకటాపురం,జూన్ 23 (ప్రజాజ్యోతి) :** అనర్హులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను రద్దుచేసి అర్హులైన పేదలకు కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల అక్రమాలకు సంబంధించి పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామ పంచాయతీలలో మెమోరాండాలు అందించే కార్యక్రమంలో భాగంగా సోమవారం వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కు మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలబ్ధిదారుల్లఎంపికలోఅవకతవకలుజరిగాయని,భవనాలు,భూములు ఉన్నవాళ్లకి ఇళ్ళు కేటాయించడం జరిగిందని అన్నారు.అనర్హులకు ఇళ్ళు ఇచ్చినట్లయితే మాదృష్టికి తీసుకురండి గంటలోపల ఆ ఇళ్ళును తీసేసి అర్హులైన వాళ్లకి కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ మాట ఇచ్చిన ప్రకారం మాటకు కట్టుబడి వెంకటాపురం మండలంలో 341ఇళ్లల్లో సుమారు 200 మంది హనఅర్హులకు ఇండ్లను కేటాయించారని తెలియజేశారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రి సూచించిన వాళ్లకి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారని,నిజమైన పూరి గుడిసెల్లో బరకాలు కట్టుకుని నివసిస్తున్నటువంటి అర్హులకు ఇల్లు కేటాయించాలని సూచించారు.లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ళు ఇచ్చేంతవరకు పోరాడుతూనే ఉంటామని ప్రభుత్వానికి గుర్తు చేశారు.

వర్షాకాలం ప్రారంభమవుతున్న దశలో వీధిలైట్లు లేవు,గ్రామపంచాయతీ బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయట్లేదు తక్షణమే అన్ని గ్రామ పంచాయతీలకు ఆదేశాల జారీచేసి శానిటేషన్ పనులు పూర్తిచేయాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి దర్రదామోదర్,సీనియర్నాయకులువేల్పూరిలక్ష్మీనారాయణ,ముడంబా శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి,శాంతమూర్తి యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులుచిట్టిబాబు,మాజీవార్డుసభ్యులుకిరణ్,మహిళాఅధ్యక్షురాలుపెనుమత్సమాధురి,మాజీఅధ్యక్షురాలుజానకమ్మ,ఆదినారాయణ,ఏడుకొండలు,సాంబశివరావు,రాజేష్,మోహన్ రావు,మల్లికార్జున,రవి, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన



**వాజేడు, జూన్ 23, (ప్రజాజ్యోతి):** వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వాజేడు ఎస్సై జక్కుల సతీష్ మత్తు(డ్రగ్స్) పదార్థాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలు(డ్రగ్స్) అంటే హానికరమైన రసాయన పదార్థాలని, వాటిని వినియోగిస్తే వ్యసనానికి దారి తీస్తుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని, ముఖ్యంగా "డ్రగ్స్" అనే పదం చట్ట విరుద్ధమని, ఉత్పత్తి చేయడం, అమ్మడం నేరమని, డ్రగ్స్ కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లే దారిలో గుంతలు పూడ్చివేత

**వాజేడు, జూన్ 23, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల



కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లే దారి గుంతలు పడి బురదమయంగ మారి విద్యార్థులకు ఆటంకంగా ఉండడంతో వాజేడు గ్రామస్తులు, పోలీసుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టి గుంతలు పడి బురదమయంగా ఉన్న దారిపై కంకర(చిప్స్) పోసి చదును చేశారు. అదేవిధంగా సంతపాకల సెంటర్ లో గుంతలు పడి బురదమయంగా ఉన్న రోడ్డును కంకరతో నింపి స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్సై జక్కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ దౌర్జన్యం

**- తమ్ముడు ఇంటికి తాళం వేసినా అన్న..**

**- తమ్ముడు వ్యవసాయ భూమి కౌలు దారులకు బెదిరింపు..**

**- నాకు న్యాయం చేయండి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తమ్ముడు..**

**పర్వతగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రానికి





చెందిన ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జంగ లింగమూర్తి తండ్రి వీరస్వామి మండల కేంద్రంలోని తన పాత ఇంటిని కూల్చే క్రమంలో తన తమ్ముడు యగు జంగా ప్రసాద్ ప్రహరీ గోడను ధ్వంసం చేశాడని, అంతటితో ఆగకుండా తన ఇంటికి తాళం వేసి అవమానపరచాడని తెలిపాడు. జంగా లింగమూర్తి గత కొన్ని సంవత్సరాలుగా సహారా ప్రైవేట్ లిమిటెడ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తూ ప్రజల పలుకు బడితో జంగ ప్రసాద్ లేని సమయంలో ఇంటి ప్రహరీ గోడను కూల్చేసి తన భార్య జంగ శ్రీలత ని అనరాని మాటలు తిట్టాడని తెలిపాడు. జంగా ప్రసాద్ ఇంటికి వచ్చే సరికి తన ఇంటికి తాళం వేసిన విషయం పలువురి గ్రామస్తులకు తెలుపగా వారు తాళం తీయాలని చెప్పినా గాని తాళం తీయలేదని, తన పిల్లలని బయటికి వెళ్ళకొట్టాడని పేర్కొన్నారు. అలాగే తన పొలం కౌలుకు చేస్తున్న ఏడ్దెలి ప్రదీప్, పటేల్ మల్లయ్య భార్యలకి ఫోన్ చేసి మీరు పోలం కౌలికి చేయవద్దు అని బెదిరిస్తున్నాడని తెలిపాడు. దయచేసి నా కుటుంబానికి న్యాయం చేయాలని పత్రిక ముఖంగా వేడుకున్నాడు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

### డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి

### సిఐ కే. రాంచందర్ రావు




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23(ప్రజా జ్యోతి):** యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనిమహదేవపూర్ సిఐ రాంచందర్ రావు సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ను ఈనెల 20 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, ఎస్ హెచ్ ఐ నాందేవ్,పి ఎస్ ఐ సాయి శశాంక్, పోలీస్ సిబ్బంది, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



**టేకుమట్ల జూన్ 23 ప్రజాజ్యోతి న్యూస్:** జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా టేకుమట్ల మండల బిజెపి అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చేసిన త్యాగాలను ఆశయాలను స్మరించుకుంటూ బిజెపి నాయకులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ సంస్కృతిక,ఆర్థిక జాతీయవాదమే పునాదిగా సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా భారతీయ జనసంఘను స్థాపించిన మార్గదర్శి ప్రజల సంఘటితశక్తే సిద్ధాంతంగా పనిచేసిన కర్మ శీలి "ఏక్ దేశ్ మే దో విధాన్,దో ప్రదాన్, దో నిషాన్ నహి చలేగా"అనే నినాదంతో దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన ధైర్యశాలి అని అన్నారు. 1953లో ప్రాణాలు కోల్పోయారు డాక్టర్ ముఖర్జీ ఏక్ బిధాన్,ఏక్ నిషాన్,ఏక్ ప్రధాన్,అనే సూత్రంతో దేశానికి ఒకే చట్టం,ఒకే ప్రధాని ఒకే జెండా,ఉండాలని గలమెత్తారు. ఆయన ఆశయాలే నేటి భారతీయ జనతా పార్టీకి మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వారి ఆశయాలను కొనసాగించడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,గాజుల అజయ్,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి,దేశెట్టి గోపాల్,బట్టల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాంసాని రమేష్,బొడ్డు రాజేందర్,రవీందర్, చిలుక మహేందర్, పంజాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ వేలంలో అక్రమాలు.. వసూళ్లకు పాల్పడిన వక్ఫ్ బోర్డు ఉద్యోగిరి

### - కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు




**పర్వతగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ పంచాయతీ తై బజార్ వేలంలో అవకతవకలు జరిగాయని, వక్ఫ్ బోర్డు ఉద్యోగి బాషు మియా తన విధులను నిర్వర్తించకుండా తన జీతం వసూలు చేస్తున్నాడని ఆరోపిస్తూ పఠాన్ సద్దాం ఖాన్ అనే వ్యక్తి వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు చేశానని మీడియాకు తెలిపారు. తైబజార్ టెండరర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో టెండర్‌ను నమోదు చేయలేదని టికెట్ విక్రయాలు అధిక ధరలకు విక్రయిస్తున్న కూడా ప్రత్యేక అధికారి మరియు కార్యదర్శి టెండరర్‌కు సహకరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. స్పెషల్ ఆఫీసర్ పాకా శ్రీనివాసులు మరియు కార్యదర్శి మోహిన్ టెండర్ నియమాలు మరియు నిబంధనలను ఉల్లంఘించారని మరియు టెండరర్ నుండి లంచాలు తీసుకున్నారని ఫిర్యాదులో ఆరోపించాడు. అధికారి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గ్రామ పంచాయతీ డిపాజిట్ మరియు ఖర్చులపై విచారణ నిర్వహించాలనీ,అన్నారం షరీఫ్ దర్గాలో భద్రతా ఉద్యోగి అయిన బాషు మియా హాజరు మాత్రమే తీసుకుంటున్నాడని మరియు తన బాధ్యతలను నిర్వర్తించడం లేదని ఆరోపించారు. విధులను నిర్వర్తించడానికి బదులుగా తై బజార్ టికెట్లను అమ్ముతున్నట్లు చూపించే ఫోటో యొక్క ఫోటోకాపీని సాక్ష్యంగా జత చేశానని బాషు మియాను తన పదవి నుండితొలగించి,అతనిస్థానంలోమరొకరినినియమించాలనిఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఒలంపిక్ రన్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,23 జూన్ 2025:** సోమవారం రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 39 వ అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా ఒలంపిక్ రన్ ను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జయశంకర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు.. అనంతరం జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు సాగిన రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఒలంపిక్ డే మనలో క్రీడా స్ఫూర్తిని ఆరోగ్యపరమైన జీవనశైలిని ప్రోత్సహించే రోజు అని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకురావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా అధికారులు,క్రీడాకారులు, విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రాల నెపంతో వృద్ధ దంపతులపై దాడి స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు



**పర్వతగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన బాల్య వెంకటయ్య మరియు అతని భార్య లచ్చమ్మల మూడు సంవత్సరాలుగా మంత్రాలు చేస్తున్నారని ఎల్లమ్మ మరియు అతని కుమారుడు రాజు, కూతురు జ్యోతిలతో కలిసి దాడి చేశారని పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేశారని బాధితులకు కుమారుడు రాజు తెలిపారు గతంలో కూడా తమపై అక్రమ కేసులు పెట్టించారని పోస్టల్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గ్రామంలో పరువు తీసుకుంటూ తిరుగుతున్నారని దొంగ సాక్షాలు పెట్టి కేసులు పెట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వాపోయాడు. తండ్రి పై లేనిపో అభాండాలు వేస్తూ మంత్రాల నెపంతో కక్షపూరితంగా ఇంటి పై దాడి చేయడానికి ప్రయత్నం చేశారని,ఇంట్లో ఉన్న నన్ను బయటికి రారా అని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేశారని బాధితుల కుమారుడు ఆవేదన వ్యక్తంచేశారు.

## గాజర్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**టేకుమట్ల జూన్ 23 ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ,స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ (గణేష్,ఉదయ్)వారి స్వగ్రామమైన టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో వారి కుటుంబ సభ్యులను సోమవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించినారు. ఈ సందర్భంగా రవి తమ్ముడు అశోక్,అన్న సారయ్య(ఆజాద్) కుమారుడు నవీన్ ఎన్కౌంటర్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. రవి సొంత ఊరును, కుటుంబాన్ని మరిచి ఉద్యమ బాట పట్టి ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నోకష్టాలను అనుభవించి చివరికి తన ప్రాణాలను సైతం కోల్పోయాడని విచారం వ్యక్తంచేశారు. ఆయన వెంట టేకుమట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,బందెల నరేష్,పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్,నల్లబెల్లి రవీందర్,పొన్నం చంద్రయ్య,పిఏసిఎస్ మార్కెట్ డైరెక్టర్ దొడ్ల కోటి,గువ్వాడి లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అప్జల్, అక్రమ్,చేలకాని రాకేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన నిష్కళంక దేశభక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

**-బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్**

**బయ్యారం,జూన్ 23. ప్రజా జ్యోతిః**
దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అన్నారు.370 ఆర్టికల్ రద్దు కోసం బలిదానమయ్యారని అని అన్నారు.తన జీవిత సర్వస్వం సిద్ధాంతానికే అంకితం చేయడమే కాకుండా ఆ సిద్ధాంతం కోసం అధికార పదవులను కూడా తృణప్రాయంగా త్యజించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని స్మరించుకున్నారు.సోమవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ బయ్యారం బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర వటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి నామలపాడులో మొక్కలు నాటారు.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే తన జీవితాన్ని సిద్ధాంతానికి అంకితం చేయడమే కాకుండా అదే సిద్ధాంతం కోసం పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ.370 ఆర్టికల్ ను రద్దు కోసం కలలు కన్న ఒకే దేశం,ఒకే జెండా,ఒకే రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చిన మహానేత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని భారతదేశం ఆర్థిక స్వావలంబన సాధించాలని నిరంతరం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ



తపిస్తే... మేక్ ఇన్ ఇండియాతో ఆయన కలలను సాకారం చేసి సిద్ధాంతాల అమలుకు పరిపూర్ణంగా కట్టుబడి పనిచేస్తున్న గొప్ప నాయకుడు మోదీ.మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రదేశాలతో పోటీ పడుతోంది.దేశ ప్రజలంతా మోదీ సర్కార్ కు అండగా నిలిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలపాలనే లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరుతున్నానని ఊకె రామ్మూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో కురియాల చంద్రయ్య,జెర్రీ పోతుల శ్రీనివాస్,బానోత్ రమేష్,బొల్లి రామ్మూర్తి,తొట్టి గంగరాజు,మోకాళ్ళ విశ్వేశ్వరరావు,నద్దునూరి మంగమ్మ,వర్ప లక్ష్మయ్య,బూతు అధ్యక్షులు ఊకే రమణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**బయ్యారం, , జూన్ 23. ప్రజా జ్యోతిః**
బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆదేశానుసారం మండలంలో గ్రామపంచాయతీలో నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలపై సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి నిలిచిపోయిందని పంచాయతీలకు నిధులు ఇవ్వడంలేదని,పారిశుధ్యంవడకేసిందని,వీది దీపాలనిర్వహణసరిగాలేకపల్లెలుఅంధకారంలోఉంటున్నాయని,భారాస హయాంలో ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ కూడా అందించలేని పరిస్థితి ఉందని,పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పెరిగిందని,స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే బిల్లులు విడుదల మరింత కష్ట తరం అవుతుందని,మాజీ సర్పంచులు సైతం



బిల్లులు రాక ఆందోళన చెందుతున్నారని,అనతి కాలంలో సమస్యలు పరిష్కరించపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిదెల వీరభద్రం,యరసంగిపాపయ్య,నీలారపుసంపత్,రచ్చచంద్రమౌళి, పోతుగంటి గణేష్,కసనబోయిన సతీష్ యాదవ్, కీర్తి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లి లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

**మండల కో ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి జూన్ 23 (ప్రజా జ్యోతి)ః**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు నిర్మించుకొని జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడులను ఘనంగా జరుపుకోవాలి అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు చింతలపల్లి గ్రామంలోఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కో ఇంచార్జీ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జీ అడ్డూరి అనిల్ మాదిగ, బొంకూరి కార్తీక్ మాదిగ హాజరయ్యారు వారు మాట్లాడుతూ. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ30 సంవత్సరాల పోరాట ఫలితంగానే వర్గీకరణ సాధించుకోవడం జరిగింది.అందరూ కలిసికట్టుగా ఉండి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయాలని,అదేవిధంగా చింతలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం కోసం భూమి పూజ చేశారు గద్దె ను నిర్మించుకొని జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని నియమించడం జరిగింది. నూతన కమిటీ నిర్మాణం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్



మాదిగ ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ ప్రధాన కార్యదర్శి: బొంకూరి అశోక్ మాదిగ కార్యదర్శి: బొంకూరి ప్రభాకర్ మాదిగ ప్రచార కార్యదర్శి బొంకూరి ప్రశాంత్ మాదిగ కోశాధికారి చుంచు ప్రవీణ్ మాదిగ కార్యవర్గ సభ్యులు అడ్డూరి రమేష్ మాదిగ, బొంకూరి కరుణాకర్ మాదిగ, మైస ప్రశాంత్ మాదిగ చిలుముల రాజేంద్ర మాదిగ, బొంకూరి మొండయ్య మాదిగ,అడ్డూరి సుధాకర్ మాదిగ, రామంచ ప్రదీప్ మాదిగ, అడ్డూరి మజ్జు మాదిగ, గొల్లమందల చారి మాదిగ, బొంకూరి ఆనంద్ మాదిగ, మైస పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ కమిటీతోపాటు ఎంఎస్పి మరియు ఎంఎస్ఎఫ్ మహిళా విభాగం కమిటీలు కూడా వేయాడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు, యువకులు,పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సింగారం గ్రామ అభివృద్ధి

**-సీసీ రోడ్డు పనుల ప్రారంభం.**



**బయ్యారం,జూన్ 23. ప్రజా జ్యోతిః**
బయ్యారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ నందు మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్ తమ నిధులలో పది లక్షల సిసి రోడ్డు పనులకు గ్రామ అభివృద్ధి కి సపవత్ రాందాస్ నాయక్ సహకారంతో సోమవారం సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, బయ్యారం సొసైటీ డైరెక్టర్ సీతారాం రెడ్డి,మన జిల్లా కార్యదర్శి భూక్య శివ నాయక్, గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్, కొత్తపల్లి సీతారాములు, చాట్ల వెంకన్న, తోలం బుచ్చి రాములు,చెరుకుపల్లి రవి, బదావత్ లాల్య నాయక్, కళ్యాణ్, చుంచు రాంబాబు, గుగులోత్ మహేష్ నాయక్, మంగీలాల్, చుంచు సంపత్, బానోతు మహేష్ నాయక్, బిక్కు నాయక్, సునావత్ విజయ్, నరేందర్, సంతోష్, జీనుగు వెంకన్న, భీముడు నాయక్, సైదులు, కుర్సం రవి,భావ్సింగ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీటు సాధించిన ప్రగతి స్కూల్ విద్యార్థి



**పాలకుర్తి జూన్ 23/ ప్రజాజ్యోతి/** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంతో 2024 25 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి చదువుతున్న ఈరవెన్ను గ్రామానికి చెందిన అనుముల కుమార్ కుమారుడు రిషి నవోదయలో సెలెక్ట్ అయ్యాడని పాఠశాల ప్రిన్సిపల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం లో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న గ్రామానికి చెందిన అనుముల రిషి మామునూరు నవోదయ పాఠశాలలో నిర్వహించిన స్పాట్ లోఅడ్మిషన్ పొందాడని తెలిపారు.నవోదయ సీటు పొందడం పట్ల ప్రిన్సిపాల్ పాఠశాల ఉపాధ్యాయులు ,వారి తల్లిదండ్రులు, విద్యార్థి రిషి ని అభినందించారు.

# తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన డా శ్యామా ప్రసాద్ ముఖర్జీ



**పాలకుర్తి జూన్ 23/ ప్రజా జ్యోతి/** ఒకే దేశం ఒకే రాజ్యాంగం అని భారత దేశ ఐక్యత కు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు,.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ని వారి త్యాగాలు ఆదర్శాలు మనకు స్ఫూర్తినిస్తూయన్నారు. ఒకే దేశం ఒకే రాజ్యాంగంని భారతదేశ ఐక్యత సమగ్రతకు పునాది వేసిందన్నారు.బిజెపి ఆధ్వర్యంలో వారికి నివాళులు అర్పించడం జరిగింద న్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, పట్టణ పబ్బా సంతోష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లాకావత్ రవి, బీజేవైఎం జిల్లా నాయకుడు పూజారి మహేష్, మచ్చ సునీల్, చేతన్ దేవసి తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యం



**భీమదేవరపల్లి, జూన్ 22 ప్రజా జ్యోతి:** ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి వరుణ్ కుమార్ భార్య శ్రావణి ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిన ఘటన కలకలం రేపింది. శ్రావణికి వరుణ్ కుమార్ 2016 సంవత్సరంలో వివాహం జరిగింది. ఆమె ముల్కలగూడెం, ఐనవోలు మండలానికి చెందిన గారంపల్లి చందర్ రావు కుమార్తె. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా కుటుంబంలో మనస్పర్థలు నెలకొన్నాయి. వీటి కారణంగానే ఆమె ఇంటి నుండి వెళ్లిపోయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై గారంపల్లి చందర్ రావు ములుకనూరు ఎస్ఐ సాయిబాబును సంప్రదించి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసు శాఖ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. పోలీస్ అధికారులు ఆమె ఆచూకీ కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఏవైనా సమాచారం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**-విద్యార్థుల సంఖ్య పెంచేలా అందరూ కృషి చేయాలి -పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకురండి -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా -కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం ప్రతిభ పురస్కారాల ప్రధానం-పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం**





**గణపురం ప్రజాజ్యోతి జూన్ 23:** ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థుల సంఖ్య పెంచేలా అందరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కట్కూరి శ్రీనివాస్, రాధిక దంపతుల కుమార్తె అశ్విని జ్ఞాపకార్థం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సౌజన్యంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలను నగదు బహుమతులను అందజేశారు. మొదట జ్యోతి ప్రజలను చేసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు నిరాధారణకు గురయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అశ్విని జ్ఞాపకార్థం కట్కూరి శ్రీనివాస్ రాధిక దంపతులు బహుమతులు ప్రధానం చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కృష్ణయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఎంఈఓ ఊరుకొండ ఉప్పలయ్య, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజ మౌళి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దూడపాక శంకర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మోట పోతుల శివ శంకర్ గౌడ్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, మార్త వెంకటరమణయ్య, కాంపాటి కృష్ణమూర్తి, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై కేసు నమోదు

**- పర్వతగిరి ఎస్ ఐ బి. ప్రవీణ్**




**పర్వతగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల పరిధి ఈ నెల19 గురువారం రోజు ఉదయం 8:30కు చౌటపల్లి ఎఎల్ఎం నిశాంత్ వర్మ అసావతు బాలాజీ తండ్రి నరసింహ, వయస్సు 32) ఏనుగల్ పరిధిలో ఎన్ జి తండా గ్రామానికి చెందిన వ్యక్తి ని జమాల్ పురం వద్దగల ఎస్ ఎస్17 100 కెవిఏ డిటిఆర్ యొక్క ఏబి స్విచ్ రిపేర్ చెయాలి అర్జెంటుగా రావాలని చెరవాని చెప్పగా , బాలాజీ వెళ్ళినాడు. ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్న ఫోలు పై ఎల్ సి తీసుకున్న అని చెప్పి , ట్రాన్స్ఫార్మర్ గద్దె ఎక్కించగా దానిపై గల 11కేవీ వైర్ బాలాజీ కి తగలగా కరెంట్ షాక్ తగిలి అక్కడికి అక్కడే కుప్పకూలాడు. వెంటనే అతనిని 108 లో ఎంజిఎంకు తీసుకెళ్లి అక్కడి నుండి గార్డియన్ కి అక్కడి నుండి మెరుగైన చికిత్సకు యశోద హాస్పిటల్కు హైదరాబాద్ తీసుకెళ్లారు. ఈ సంఘటనలో బాలాజీ కుడి భుజానికి రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనవి, రెండు కాళ్ళు తొలగించారు అని బాలాజీ భార్య అసావతు లలిత ,30 సంవత్సరాలు ఇచ్చిన పిర్యాదు పై ఎలక్ట్రిసిటీ అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ తెలిపారు.

# ఎడ్లను దొంగలించిన వ్యక్తి అరెస్ట్




**శాయంపేట జూన్ 23 ప్రజా జ్యోతి :** ఎడ్లను దొంగలిచ్చిన వ్యక్తి ని అరెస్టు చేసిన పోలీసులు సిఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18 న మండలంలోని గోవిందపురం గ్రామానికి చెందిన మాందాటి కుమారస్వామి రెండు ఎడ్లను తన వ్యవసాయ బావి వద్ద కట్టేసి వెళ్ళాడు, తెల్లారి చూసేసరికి ఎద్దు లేకపోవడంతో ఎవరో దొంగలించి ఉంటారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు, దీంతో పోలీసులు దర్యాప్తు జరిపి ఎడ్లను దొంగలించిన వ్యక్తి పెద్దకొడపాక గ్రామానికి చెందిన కోకిల రాజు గా గుర్తించి తనను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ తెలిపారు. ఎడ్ల దొంగని త్వరిత గతిన పట్టుకున్న కానిస్టేబుల్ సతీష్, ఖలీద్ లకు సీఐ రివార్డ్ ప్రకటించి వారిని అభినందించారు. దొంగను పట్టుకొని ఎడ్లను ప్రాణాలతో యజమానికి అప్పగించిన పోలీసులకు గోవిందపూర్ రైతులు అభినందనలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపి వైద్యుడు మృతి





**ఎల్కతుర్తి జూన్ 23 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట హనుమకొండ ప్రధాన రహదారిపై గట్ల నర్సింగాపూర్ గ్రామ సమీపంలో బైక్ అదుపుతప్పిన ఘటనలో చిర్ర సుదర్శన్(60) అనే వృద్ధుడు ఆదివారం రాత్రి మృతి చెందినట్లు ముల్కనూరు ఎస్ఐ సాయిబాబ తెలిపారు. ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ గౌడ్ స్థానికంగా ఆర్ఎంపీ వైద్యుడిగా సేవలందిస్తున్నారు. దీంతో పాటు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో ఒక దిన పత్రికలో విలేకరిగా పని చేస్తున్నాడు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన నిమ్మల మనోహర్



**ఎల్కతుర్తి జూన్ 23 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని గోపాల్పూర్ గ్రామ నివాసి అయిన నిమ్మల మనోహర్ విద్యార్థి దశ నుండి పలు ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొని అంచలంచలుగా ఎదుగుతూ తన ప్రస్థానాన్ని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినందుకుగాను తెలంగాణ ఉద్యమంలో 2001మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించినందుకు ఉద్యమంలో అన్ని రకాల కేసులు లాటి దెబ్బలు తిని ఎన్నో రకాల ఒత్తిళ్లకు గురై గత 15 సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమ కారులను ఒక్కటిగా చేసే కార్యక్రమములో నిమగ్నమై ఎల్కతుర్తి మండలంలో ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసినందుకు నా కష్టాన్ని గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ నా నియామక అందజేసి సహకరించిన ఉద్యమకారులకు పేరుపేరునా ఉద్యమాభినందనలతో నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# కోటగుళ్లలో జాతీయస్థాయిలో పీజీ ర్యాంకు సాధించిన కుష్వంత్ పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 23 :**
ఢిల్లీ ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ పూర్తిచేసి జాతీయస్థాయిలో పీజీ 2025 సంవత్సరంలో 9వ ర్యాంకు సాధించిన భూపాలపల్లికి చెందిన ఎంపటి కుష్వంత్ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు ఘనంగా సన్మానించి వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కోటగుళ్ళు గోశాల గోమాతలకు కుష్వంత్ దాన బస్తాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన కుష్వంత్ కు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# దుద్దిల్ల శీను బాబుకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

**భూపాల్ పల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 23:**
మొట్టమొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా గౌరవ దుద్దిల్ల శ్రీను బాబు గారినీ గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో మెయిన్ రోడ్డు సెంటర్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో హృదయపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువనసుందర్ గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, తాజా మాజీ గాంధీనగర్ సర్పంచ్ మాధ%శీ% మమతా- సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు పెంట చిరంజీవి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, దొంగల రాజయ్య, కప్పల రవికుమార్, వేంపటి సత్యనారాయణ జలీల్ పాషా మోసం రాము, మిట్టపల్లి సారయ్య, బెక్కం స్వామి, కర్నా కంటి సమ్మయ్య, బాణాల గోపాల్, గడ్డం వెంకన్న, సోమ రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు ప్రమోద్ పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సిపిఐ నిరసన-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత

**-సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన ప్రజలు**

**-సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో భారీగా మోహరించిన పోలీసులు..!**






**కమలాపూర్ జూన్ 23 ప్రజా జ్యోతి న్యూస్:**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్ద ఎత్తున లబ్ధిదారులు,అర్హులు,సిపిఐ నేతలు కలిసి నిరసన చేపట్టారు. అనంతరం వంటావార్పు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ.. కమలాపూర్ మండల కేంద్రంలో 320, గూడూరు గ్రామంలో 50, మర్రిపల్లిగూడెం గ్రామంలో 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండగా నిర్మించి ఏళు ్ళ గడుస్తున్నా అధికారులు ప్రభుత్వం పంపిణీ చేయడంలో విఫలమైందని దుయ్యబట్టారు. పేద ప్రజల సంక్షేమ ప్రగతి కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని, వెంటనే రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, ఇండ్లలో కరెంట్, ప్లంబింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో అధికారులు స్పష్టత ఇచ్చి ఇళ్లను మంజూరు చేయకుంటే రోజు వారి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమలాపూర్ తహశీల్దార్ మారుపాక సురేష్ కుమార్ ఆందోళన చేపడుతున్న సిపిఐ నేతల వద్దకు వచ్చి నిరసనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రెండు మూడు నెలల్లో అన్ని పనులు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని కాస్త సంయమనం పాటించాలని గుర్తు చేశారు. అభివృద్ధి పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రాకుంటే లబ్ధిదారులకే ప్రభుత్వం నేరుగా డబ్బులు చెల్లించే యోచన చేస్తున్నట్లు తెలిపారు. సిపిఐ నేతలు మాట్లాడుతూ రెండు మూడు నెలల్లో లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయకుంటే నిరుపేదలను సిపిఐ పార్టీ గుర్తించి వారిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి తోలుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరిగే ఓదెలు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, కొలుగూరి బాలరాజు, మహేందర్, జేరిపోతుల శిరీష, బొజ్జం లక్ష్మి, మహమ్మద్ షమీమా, బండారి రాధిక, జేరిపోతుల సునీత, రాణి, హారిక, సులుగూరి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి





**గణపురం ప్రజాజ్యోతి జూన్ 23:**గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఒద్దుల రాంరెడ్డి (46) తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ కల్టివేటర్ కొడుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి తలకిందులుగా బోల్తా పడింది. దీంతో రాంరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య జ్యోతి, కూతురు అంజలి, కుమారుడు అక్షిత్ రెడ్డి ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజలలో సంతోషం





**శాయంపేట జూన్ 23 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారికున్న స్థలాల్లో ముగ్గులు పోసుకొని తొందరగా ఇండ్లు నిర్మించుకునే పనుల్లో నిమగ్నమై ఉన్నారు. కాలం నెత్తిమీదకి రావడంతో ఎప్పుడూ వర్షాలు క ం ర ం స్తా యె ా న ని అయోమయంలో అప్పు సప్పు చేసి ఇంటిని తొందరగా నిర్మించుకునే ఆలోచనలో ముందుకు పోతున్నారు. కొంతమందికి ఇండ్లు రాక నిరాశతో ఉన్నప్పటికీ రెండో విడతలో నైనా నిరుపేదలకు ఇల్లు రాకపోతుందా అని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇండ్లు నిర్మించుకుంటున్న కొంతమంది లబ్ధిదారులవి పిల్లర్ల స్టేజి వరకు వచ్చాయి, లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యేను అధికారులను వేడుకుంటున్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై హసన్ పర్తి పోలీసులకు పిర్యాదు



**హసన్ పర్తి, జూన్-23(ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు హసన్ పర్తి సిఐ కి సోమవారం పిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిగుళ్ల సురేష్ మాట్లాడుతూ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 20లక్షలు తీసుకొని మర్రిపల్లిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తాననేనెపంతో క్వారీ యజమాని దగ్గర డబ్బులు తీసుకొని బ్లాక్ మెయిల్ చేశారని వాపోయారు. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసగించిన ఘనత అతనికే దక్కిందని అన్నారు. ఇంకొక్కసారి ఎమ్మెల్యే నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నువ్వు ఎక్కడ కనబడ్డా తరిమి కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్.కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వెంకటస్వామి,పెద్దమ్మ రామ్ నర్సింలు,బోయిని శశికాంత్,శీలం వంశీ, భగత్,జన్ను ఆనంద్, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ - దేశాయిపేట, కేయూసి ఫిల్టర్ బెడ్ లలో ఆకస్మిక తనిఖీ**

**- రీసైక్లింగ్ హబ్ పనితీరును పరిశీలించిన కమిషనర్**

**వరంగల్ సిటీ జూన్ 23(ప్రజాజ్యోతి):**
త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ తో పాటు కాకతీయ యూనివర్సిటీ (కేయుసి) ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ లో నీటి లభ్యత, నాణ్యత నిర్ధారణ పరీక్షల తీరు తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోర్ సిటీ తో పాటు విలీన గ్రామాలకు నీరు సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సూచనలు చేస్తూ నీటి సరఫరా లో ఏమైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. కే యూ సి ఫిల్టర్ బెడ్ సందర్శన క్రమంలో ఇట్టి ఆవరణ లో గల రీసైక్లింగ్ హబ్ (సెంట్రల్ హబ్) ను కమిషనర్ సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తంగా ఉన్న 21 డి ఆర్ సి సి ల నుండి పొడి చెత్త యందు గల వివిధ రకాల ప్లాస్టిక్ ఉత్పత్తులను వేరు చేసి ఎప్పటికపుడు ప్లాస్టిక్ వ్యర్థాలను కంపెనీ లకు



పంపిస్తూ సెంట్రల్ హబ్ ను మరింత బలోపేతం చేయాలని, అదనంగా మరో రెండు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్యాకింగ్ చేసి కంపెనీలకు ఎగుమతి చేయాలని అన్నారు. ఐఈసి కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ 18 రకాల వివిధ ప్లాస్టిక్ ఉత్పత్తులను ఒక దారంకు కట్టి ప్రదర్శిస్తూ అన్ని పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించిన కమిషనర్ ఇన్ వార్డు, ఔట్ వార్డుకు సంబంధించిన రికార్డ్స్ తో పాటు వేవింగ్ మిషన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ డా. రాజారెడ్డి ఈ ఈలు శ్రీనివాస్, రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈ లు హరికుమార్, సరిత, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్, అనిల్, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాయపర్తి, జూన్ 23, ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రము లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విరాభిమాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నీతి నిజాయితీగల రాజకీయ వేత్త, నిరుపేదల కష్టాలను తీర్చే మనసున్న నాయకుడుఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగాబీ ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో కేక్ కట్ చేసి, అనంతరం టపాసులు కాల్చి జన్మదిన శు భాకాంక్షలు తెలిపినబీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి , జడ్పిటిసి మాజీ రంగు కుమార్ గౌడ్ , టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పూస మధు, నాగపురి సంతోష్,



విక్రమ్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నరసయ్య మాజీ ఎంపీటీసీ రామచందర్ ఎల్ల స్వామి, చందురామ్ మధుకర్ రెడ్డి, ఉబ్బని సింహాద్రి, ఎండి అక్బర్ తన అభిమానులు, ఫౌండేషన్ ప్రతినిధులు, యువజన నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జూన్ 23:**
ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నాషా ముక్త్ భారత్ అభియాన్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి అలవాటు పడుతూ వ్యసనాలకు బలి అవుతున్నారని తెలిపారు. ఈ భయంకరమైన వ్యసనాల నుండి ప్రజలను కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దీని ప్రభావం కుటుంబాల మీద, సమాజం మీద పడుతోందని,. అందుకే అందరూ చైతన్యంతో డ్రగ్స్ నిర్మూలనకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.కలెక్టర్ ఈ సందర్భంగా నాషా ముక్త భారత్ లక్ష్యాలను వివరించి, డ్రగ్స్ మహమ్మారి నియంత్రణకు శాఖల వారిగా చెప్పట్టాల్సిన అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను గుర్తు చేశారు. సమాజంలో యువతను వ్యసనాల నుంచి రక్షించే దిశగా విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు కలిసికట్టుగా పని చేయాలని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఆబ్కారీ ఈ ఎస్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**



**తొర్రూరు, జూన్ 23 ( ప్రజా జ్యోతి ):**
అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని సిఐటియు మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి జమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆ కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారీ వ్యవస్థ కోసం అంబానీ ఆదానీలకు కొమ్ముకాస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కార్మికులను నట్టేట ముంచేందుకే కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుందని విమర్శించారు. ప్రతి ఒక్క కార్మికుడు నడుం బిగించి కార్మిక చట్టాల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాకయ్య, రాములు, హమాలీ వర్కర్స్ నాయకులు మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ

**-అర్హుల జాబితాను విడుదల చేయాలి**

**- బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్**



**మహాముత్తారం,జూన్ 23. ప్రజాజ్యోతి:**
యామన్ పల్లి చౌరస్తాలో ఇందిరమ్మ ఇండ్ల జాప్యంపై మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు పూర్ణ చందర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తా అని చెప్పి ఓట్లు వేసుకున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న మన నియోజకవర్గంలో అర్హులైన వారి జాబితా ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.ఇటీవల బీజేపీ పార్టీ నుండి ప్రెస్ మీట్ పెడితే మంత్రి శ్రీధర్ బాబుకు మహాముత్తారం మండల కాంగ్రెస్ నాయకులతో ఏదో స్థానిక ఎన్నికల కోసం పైలెట్ ప్రాజెక్ట్ గ్రామంలో ముగ్గు పోయించారు తప్పితే నిజమైన అర్హుల జాబితా విడుదల చేయాలేదని అన్నారు.నిజంగా ఇండ్లు కేటాయించినట్లయితే అర్హులైన వారికీ కలెక్టర్ ముద్ర తో ప్రొసీడింగ్ కాపీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. ఇస్తే ముందుగా అర్హులైన వారి బ్యాంకు ఖాతాలో 1 లక్ష రూపాయలు జమ కావాలని తెలిపారు.మండలంలో 341 వచ్చిన ఇండ్లను అర్హులు అయినా పేదవాడికి కేటాయించాలాని సూచించారు.లేకపోతే ఇంకా మా బీజేపీ పార్టీ నుండి పోరాటం ఆగదు అని హెచ్చరిక చేసారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రఫితో పాటు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**వర్ధన్నపేట వ్యవసాయ**

**మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య.**



**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతిః**
మండలంలోని గ్రామాల రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, వర్ధన్నపేట ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామం, రాయపర్తి మండలం నందు ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంను నరుకుడు వెంకటయ్య, చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ , వర్ధన్నపేట , శ్రీ సరికొండ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి నరుకుడు వెంకటయ్య, చైర్మన్ మాట్లాడుతూ వర్ధన్నపేట మార్కెట్ పరిధిలో మూడు మండలాలు కలవని ఈ మూడు మండలాల్లో ఏదైనా ఒక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకొనుటకు గాను ప్రభుత్వం బడ్జెట్ కెటాయించుచుండం జరిగిందని, ఇప్పటికే వర్ధన్నపేట మరియు రాయపర్తి మండలంలో ఇట్టి పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని మిగిలిన ఐనవోలు మండలంలో త్వరలోనే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని రైతులు ఇట్టి దానిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యానాయక్ , మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్, మండల సీనియర్ నాయకులు అశోక్ , కొండం రాంనర్సింహా రెడ్డి, గిరికట ఎల్లయ్య, మండకురి అశోక్ , మార్కెట్ కార్యదర్శి శ్రీ యమ్.శ్రీనివాస రాజు సభ్యులు.ఖాజామియా , పుల్లూరు దామోదర్ , డాక్టర్ శృతి , మార్కెట్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ

**బలిదాన్ దివస్**

**బిజెపి మండల అధ్యక్షులు నూనె అనిల్.**




**రాయపర్తి జూన్ 23 ప్రజాజ్యోతిః.**
రాయపర్తి మండలం కేంద్రంలో సోమవారం జాతీయ పార్టీ నిర్ణయం మేరకు మాననీయ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలో బస్ స్టాండ్ సమీపంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ జనగామ జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్లకొండ రవి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ మండల ఉపాధ్యక్షులు బ్రహ్మం చిర్ర నాగరాజు గోరంట్ల ప్రభాకర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారె అశోక్ బిజెపి మండల నాయకులు రాసాల రాకేష్ నేతావత్ నరేష్ నాయక్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 23:**
బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిపారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉపన్యాయవాదిగా రాజకీయవాదిగా జాతీయ భావం కలిగి సమాజ సేవ కలిగిన మహోనీయుడు అని అన్నారు. ఒకే దేశం ఒకే ప్రధాని అనే నినాదంతో భారతీయ జన సంఘ్ ను స్థాపించి దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ లో ను సేవలందించి ఆదర్శంగా నిలిచిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ని నేడు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని బుర్ర వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య సీనియర్ నాయకుడు సుద్దాల



వెంకటరాజ వీరు గుండ సురేషు గోపగాని స్వామి వెంకటేశ్వర్లు అశోక్ శ్రీనివాస్ సారంగపాణి రాజేందర్ సదానందం మహేష్ ప్రభాకర్ శ్రావణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలో సోమవారంగ్రామ పంచాయతీ కారోబార్ పెద్దగోని నాగన్న తండ్రి పెద్దగోని కొమురయ్య సోమవారంఅనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో మాజి జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి పూస మధు, సంతోష్ గౌడ్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**- ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**- చెన్నారావుపేట మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది**




**చెన్నారావుపేట జూన్ 23(ప్రజా జ్యోతి):**
చెన్నరావుపేట మండలంలోని ప్రతి తండా,గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పనిచేసిన. గెలిచిన ఎమ్మెల్యే తన సొంత మండలానికి 18 నెలల కాలంలో ప్రత్యేకంగా ఎన్ని నిధులు తెచ్చాడో ప్రెస్ మీట్ ద్వారా ప్రజలకు చెప్పాలి.చెన్నారావుపేట మండలంలోని పది తండాలకు బీటీ రోడ్లను 9 కోట్లతో మంజూరు చేస్తే నేడు వాటన్నింటిని రద్దు చేసిన ఘనత గెలిచిన ఎమ్మెల్యేది.సొంత ఏజెన్సీ కోసం, కాంట్రాక్టర్ పనుల కోసం తండాలకు మంజూరైన బీటీ రోడ్లను రద్దు చేశారు. నేను తెచ్చిన నిధులతోనే గెలిచిన ఎమ్మెల్యే, బీటీ రోడ్ల పనులు చేస్తున్నాడు.నేను మంజూరు చేసిన బ్రిడ్జిలను చెక్ డ్యాములను బీటీ రోడ్లను కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారు. చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలను రాజకీయాల కోసం పదవుల కోసం ఓట్ల కోసం వాడుకుంటున్నారు.నేను ఓటమి చెందినప్పుడు బాధపడలేదు కానీ ఇప్పుడు అభివృద్ధి నిలిచిపోయినందుకు బాధపడుతున్నాను. నాడు నేను శాసనసభ్యుడి గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి ఇరిగేషన్ మరియు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ల ద్వారా ప్రత్యేక జీవో నెంబర్ 396 %ం% 20 ద్వారా బ్రిడ్జిల నిర్మాణానికి 35 కోట్ల రూపాయల నిధులు తీసుకు రావడం జరిగింది.నాడు అసాధ్యం అనుకున్న బ్రిడ్జి నిర్మాణాన్ని మొండి పట్టుదలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఇంటర్ స్టేట్ పర్మిషన్ తీసుకొని హైడ్రాలిక్ క్లియరెన్సుతోపాటు అన్ని అనుమతులను తీసుకువచ్చాను. రెండు మండలాలను అనుసంధానం చేస్తూ మూడు వారదుల నిర్మాణానికి పూర్తిస్థాయి అనుమతులు తీసుకువచ్చినా. 18 నెలలు గడిచినా కూడా బ్రిడ్జిల పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరం. ఈ ప్రాంత ప్రజల దీవెనలతో కేసీఆర్ గారి ఆశీస్సులతో గెలిచిన అనతి కాలంలోనే ఎన్నడూ లేని విధంగా చెన్నారావుపేట మండలాన్ని,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించినా. పాకాల రంగాయ చెరువు ప్రాజెక్టు, జిల్లాహాస్పిటల్ %ం% మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కళాశాల హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ , ఎస్సీ, ఎస్టీ, బీసీ,గురుకుల పాఠశాలలు ,కళాశాలలు ఏర్పాటు చేశాం.చెన్నారావుపేట మండల కేంద్రంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు,రైతు వేదికలు,గోదాములు, పల్లె దావకానలు, వివిధ గ్రామాలకు డబుల్ రోడ్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లతో పాటు , చెక్ డ్యాం కం..బ్రిడ్జి లాంటి చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులను చేశాం .ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినా ఆరు గ్యారెంటీలు 420 హామీల పైన ప్రజలు నిలదీయాలి.గ్రామాలలో, తండాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి.రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చి, సంక్షేమ పథకాల పేరుతో ఎన్నికల్లో లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా మరియు యువజన సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏడాదిన్నర కాలం నుండి మూలన పడ్డ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లీ పరికరాలను తనిఖీ చేయని

**మండల అధికారులు...గూడూరు 23.జూన్ (ప్రజా జ్యోతి):** గత ఏడాదిన్నర కాలం నుంచి దామరవంచ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మూలన పడ్డది.ట్యాంకర్ ఎక్కడ ఉందో కూడా తెలవని పరిస్థితి నెలకొంది. పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది. అధికారులు. తమ సొంత పనులు చేసుకోవటానికి సమయం దొరుకుతుంది కానీ గ్రామ పంచాయతీ ప్రజలకు అవసరపడే ట్రాక్టర్ ను మాత్రం చెత్తలో పడేసారు . గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడనే పడి ఉంది. పట్టించుకునే నాధుడే లేరు ట్రాక్టర్ ట్రాలీలో ఉన్నా గత కొన్ని నెలలుగా చెత్త అలానే ఉంది. అలా ఉంటూ ఆ ట్రాలీ శిథిలా వస్తానికి చేరింది. ట్రాక్టర్ డబ్బా మొత్తం జంగు పడి శిధిలావస్తానికి చేరింది. దాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది కానీ అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. గ్రామ ప్రజలు ఏమైందని అడిగితే మీ పనులు మీరే చేసుకోవాలి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఏం చేయదు అని తిరుగు సమాధానం ఇస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది అధికారుల చొరవతో సొంత పనికి పంపి దాన్ని పాడుచేసి మూలన పడేశారు.ఈ




విషయంపై పై అధికారి గమనించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా దామారవంచ గ్రామపంచాయతీ ప్రజల తరపున కోరుకుంటున్నాము.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా బోధ రాజమల్లు నియామకం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 23:** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బోధ రాజమల్లు నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బోధ రాజమల్లు మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపిన ఆయన తనపై రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.



# హసన్ పర్తిలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవ వేడుకలు

**హసన్ పర్తి, జూన్ -23(ప్రజాజ్యోతి):** బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హసన్ పర్తిలో అంతర్జాతీయ వితంతు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల వికాస అసిస్టెంట్ మేనేజర్ సుజాత హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వ్యవస్థాపకురాలు




వితంతు మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై, వితంతు మహిళలపై చూపుతున్న వివక్షతపై, వితంతువు ఇటు చావలేక అటు బతకలేక ఎన్నో అవమానాలు పడుతూ స్త్రీ వితంతువుగా మారిన క్షణం నుండి నరకయాతన పడుతున్నారు. ఎందుకంటే మన భారత దేశంలో మూఢాచారాల పేరున భర్త చనిపోవడంతో ఆ స్త్రీ బయటకి వెళ్ళకూడదు, ఒకవేళ వెళ్లిన ఆమెను చూస్తే అరిష్టమని, ఆమెను శుభకార్యాలకు దూరంగా ఉంచాలని, బొట్టు పూలు పెట్టుకోకూడదని, తెల్ల చీరనే ధరించాలని, గాజులు, తాళి, మెట్టెలు ఉండకూడదని, ఇదే సాంప్రదాయమని గ్రామాల్లో కొందరు పెద్దమనుషులు బ్రీష్మించుకొని చేస్తుంటారు.ఈ పనిని గమనించిన బాలవికాస వ్యవస్థాపకురాలు మన బాలమ్మ హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో లక్షమంది వితంతువుల ఆధ్వర్యంలో పెద్ద మహాసభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహాసభకు మన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ సాంఘిక సంక్షేమ సంస్థల వారు హాజరైనారు. అదే విధంగా హిందూ మతం, సనాతన ధర్మం నుండి పెద్ద పెద్ద పూజారులు, క్రిస్టియన్ మతం నుండి బిషపులు, ఫాదర్లు, మరియు ముస్లిం మత పెద్దలు, మత గురువులు ఈ మహాసభకు హాజరైనారు. ఈ మహాసభలో లక్షలాది వితంతువుల మధ్య హిందూ మతం నుండి భగవద్గీతను, క్రిస్టియన్ మతం నుండి బైబిల్ ను, ముస్లిం మతం నుండి ఖురాన్ ను, ఈ మూడు గ్రంథాలను తెప్పించి భర్త చనిపోతేవితంతువుకుబొట్టు, పూలు,గాజులు, భర్త కట్టిన తాళి, ఎందుకు తీయాలని ఏ గ్రంథంలో రాసి ఉన్నదో చెప్పండని మూడు మతాల మత పెద్దలను అడిగినప్పుడు వారి దగ్గర సమాధానము లేదు. ఎందుకంటే ఏ గ్రంథంలో కూడా స్త్రీని ఈ విధంగా అవమానించాలని రాసి పెట్టలేదు. అందుకే ఆ మూడు మతాల మత పెద్దలు చెప్పింది ఏమిటంటే వితంతు అంటే ఒక పుణ్యస్త్రీ తో సమానం. ఆమె అన్నిశుభ కార్యక్రమాలకువెళ్ళవచ్చు,ఆమెబొట్టు, పువ్వులు,గాజులు,మెట్టెలు, అన్ని విధాలుగా ధరించుకోవచ్చు, వితంతువు కూడా ఒక మనిషి ఆమె కూడా అన్ని శుభ కార్యక్రమాలకు వెళ్ళవచ్చు అని ఆ లక్షలాది వితంతువుల మధ్యన వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమక్షంలో భారతదేశానికే వెలుగెత్తి చెప్పిన మన బాలవికాస వ్యవస్థాపకురాలు మన బాలమ్మ. సమాజంలో వితంతు వివక్షతను రూపుమాపాలని, వివిధ దేశాలకు వెలిగితే చూపిన మన బాలవికాస బాలమ్మకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అందుకే నేను చెప్తున్నాను మీకు భర్త చనిపోవడంతోనే ఆందోళనల చెందక మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ కుటుంబ భవిష్యత్ కోసం ఆలోచన చేసి ఆత్మహత్యలను చేసుకోకుండా ధైర్యంగా సమాజంలో నిలబడి వితంతువు అంటే ఒక అబల కాదు ఒక ఆది పరాశక్తి అని సమాజానికి చాటి చెప్పే అవసరం ఉందని తెలియజేశారు. అనంతరం లక్ష్మీనరసింహా హాస్పటల్ నుండి డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 80 మంది మహిళా లకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస మండల కోఆర్డినేటర్స్ బరిగేల రమ, అలువాల శోభ, పుల్ల పద్మ, గుర్రం మహేశ్వరి, జనగాని రూప, బాలవికాస షా మెంబర్లు తిమ్మాపురం పద్మ, సీతంపేట ఉమా, ముచ్చర్ల అరుణ, జై దీపిక, బాలవికాస మహిళా గ్రూప్ సభ్యులు లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి పూస మదు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి ,జూన్ 23 ,ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో సోమవారంరాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు



## పల్లెలలో ఇందిరమ్మ ఇంటి సంబరాలు

### హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.

**చెన్నారావుపేట జూన్ 23(ప్రజా జ్యోతి):**పేదోడి కలని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్



మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులు బాధవత్ అనూష షేక్ కయాజ్ లకు ఇందిరమ్మ గృహ నిర్మాణ ముగ్గు పోసి భూమి పూజలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని వారు అన్నారు.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ భూక్య సురేష్ బాధవత్ పెద్ద పెద్దమ్మల రాజేందర్ ముత్యం భద్రయ్య లావుడ్యా వెంకన్న బాధవత్ చందర్ మాలోత్ బీమా భూక్య రాజేందర్ బోనగిరి నర్సయ్య ఆకుల అశోక్ బాధవత్ బాలు నాయక్ తేజవత్ భద్రు నాయక్ ఇస్లావత్ ఈర్యా నాయక్ వీరు నాయక్ తేజవత్ శివ కర్రెడ్ల శివ భూక్య ఉమ్లా ఒంటరి అశోక్ బాధవత్ సురేష్ స్వామి మూడు రాజు సంతోష్ నాయిని రమేష్ రాజేందర్ రవి నాయక్ బాలస్వామి త్రినేష్ మహిళలు ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ పరిధి రంగశాయిపేటలో బిజెపి ఖిలా వరంగల్ మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పలు బూత్ లలో మొక్కలు నాటారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ను స్థాపించి దేశ స్వతంత్రానికి పోరాటం సలిపారు. ఒకే దేశం, ఒకే పతాకం, ఒకే రాజ్యాంగం నినాదాన్ని ఇచ్చారు. దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప మహనీయుడు ముఖర్జీ అని కొనియాడారు. వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్క భారతీయుడు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బక్కి రంజిత్, మోహనాచారి, దూడ పరమేశ్, అరె కార్తీక్, చాపల నాగరాజు, దారబోయిన అనిల్, నాగరాజు, సుదీర్ ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు జరిమానా

**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన పలువురికి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ సిఐ కే రామకృష్ణ సోమవారం తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ముగ్గురు వాహనదారులకు రూ.1000లు జరిమాన మరియు మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 41 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.57,900ల జరిమాన విధించినట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

## పెద్దగోని కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతిః** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారము మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాయపర్తి మండలం, మొరిపిరాల గ్రామంలో, గ్రామ పంచాయతీ కారోబార్ పెద్దగోని నాగన్న తండ్రి పెద్దగోని కొమురయ్య అనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ హమ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు చిర్ర మల్లయ్య గ్రామస్థాయి మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి 8 వ వార్షికోత్సవ వేడుకలు

**శాయంపేట జూన్ 23 ప్రజా జ్యోతి:** మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి, భూలక్ష్మి, పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన 8 సంవత్సరాలను పురస్కరించుకొని సోమవారం వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. కుంకుమేశ్వర దేవాలయ అర్చకులు సంపత్ కుమార్ శర్మ, గ్రామ దేవాలయ అర్చకులు వెంకట్రాం నరసయ్య గుడిలో హోమం జరిపించి శివపార్వతుల కళ్యాణాన్ని జరిపించి పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



## శ్రీ వినాయక కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**- నగర మేయర్, బల్దియా కమిషనర్ లకు వినతి పత్రం అందించిన కాలనీవాసులు**



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని శ్రీ వినాయక కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణిని తన చాంబర్లో కలిసి కాలనీ సమస్యలపై వివరించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా సుభాష్ రావు మాట్లాడుతూ శ్రీ వినాయక కాలనీ ఏర్పడి సుమారుగా 20 సంవత్సరాలు కావస్తుంది. 500 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. అయినను కాలనీలో ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మంచినీటి నల్ల కలెక్షన్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదని వాపోయారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీ మొత్తం బురదమయంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సమస్యలపై పలుమార్లు స్థానిక కార్పొరేటర్ మున్సిపల్ అధికారులకు విన్నవించిన కూడా పరిష్కారం కాలేదని వాపోయారు. సమస్యలను విన్న కమిషనర్, మేయర్ లు తక్షణమే అధికారులను కాలనీలో పర్యటించి, టెండర్లను పిలిచి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు, మరియు కుమారస్వామి, శ్రీకాంత్, నరసన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

**- అభ్యాస హై స్కూల్ కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్**

**- పాఠశాలలో రోబోటిక్ ఈవెంట్ నిర్వహణ**



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే మా ప్రధాన లక్ష్యమని అభ్యాస హై స్కూల్ కరస్పాండెంట్మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ అన్నారు. సోమవారం నగరంలోని రంగశాయిపేట గణేష్ నగర్ లో గల అభ్యాస హై స్కూల్ లో రోబోటిక్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ అధ్యక్షతన జరిగిన ఈవెంట్ కు విశ్రాంత జిల్లా విద్యా శాఖ అధికారి నన్నపరాజు రామేశ్వర రాజు విశిష్ట అతిథిగా పాల్గొని ఈవెంట్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న సమాజానికి సరైన సమయంలో సరైన టెక్నాలజీ విద్యను అందించడంలో అభ్యాస స్కూల్ చేస్తున్న కృషిని అభినందించారు. కేవలం పుస్తకాల విద్యనే కాక నిత్య జీవితంలో అవసరమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించాలని కోరారు. సమాజానికి ఏం అవసరమో పాఠశాల స్థాయి నుండి అలవర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. కరస్పాండెంట్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ మాట్లాడుతూ బెంగుళూరు తరహాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమంగా అభ్యాస స్కూల్ లో రోబోటిక్ ఈవెంటు ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. రోబోటిక్ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఈ సంవత్సరంలో 50కి పైగా ఎగ్జిబిట్స్ ను తయారు చేయించడం అభ్యాస స్కూల్ లక్ష్యం అని అన్నారు. శిక్షణ పొందిన టీచర్స్ ద్వారా రోబోటిక్ ను ఒక పాఠ్యాంశంగా ఏర్పాటు చేసి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళడమే అభ్యాస స్కూల్ యొక్క లక్ష్యం అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమంగా ఏర్పాటు చేసిన ఏకైక స్కూల్ అభ్యాస స్కూల్ అని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కుమారి పి లక్ష్మీ స్నిగ్ధ ప్రదర్శించిన స్వాగత నృత్యం అందరినీ ముగ్ధులను చేసింది. రోబోటిక్ టీమ్ సభ్యులు పాల్గొని రోబోటిక్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు వివరించిన విధానం పలువురిని అబ్బుర పరిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మండల శిరీష, కోల రాము, ఉపాధ్యాయులు మహేష్, సంతోష్, రబ్బానీ, ప్రియాంక, రజినీ, భారతి, సృజన, సుమయ, సదానందం మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి కుటుంబ పోషణకు చేయూత



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి):** నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని సాకరాశికుంటకు చెందిన అంకం సంపత్ అనే నిరుపేద దివ్యాంగుడు జీవనోపాధి లేక కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నాడు. జిల్లా దివ్యాంగుల సంఘం సహకారంతో జీవనోపాధి కల్పించుటకై సోమవారం ఒక డబ్బాను అందించారు. అందులో పంక్చర్ షాపును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి షాపును ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తన డివిజన్ లో నిరుపేద దివ్యాంగునికి ఉపాధి కల్పించుటలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలపడం జరిగింది. అనంతరం నిరుపేద దివ్యాంగుడు అంకం సంపత్ మాట్లాడుతూ తనకు సహకరించిన స్థానిక కార్పొరేటర్ కు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులకు మరియు దివ్యాంగ పెద్దలకు మరియు జవాన్ కు మరియు డబ్బా ముందున్న స్థల యజమానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంఘ ప్రతినిధులు ఎండి అజీమ్, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, నీలం రాజు మరియు జవాన్ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు శివకృష్ణ, కత్తెర శాల శ్రీధర్, హుస్సేన్, బైరి ప్రతాప్, రాములు బిక్షపతి, బొమ్మగాని శ్రీనివాస్, రామగిరి గణేష్ మొదలగు వారు పాల్గొన్నారు.